COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 14 జూన్, 2022.

## ఆరోగ్యశ్రీ పథకంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకంలో ఆటో డెబిట్ విధానం తీసుకు వస్తున్నట్లు ముఖ్యమంత్రి ఆదేశించినట్లుగా పత్రికల్లో వార్తలు వచ్చాయి. రు.1,000/- పైన ఆరోగ్యం కోసం ఆసుపత్రిలో ఖర్చు పెడితే ఆరోగ్యశ్రీ క్రింద జమ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ రాష్ట్రంలో ఎక్కడా ఇంతవరకూ ఆ హామీ అమలు జరుగలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆసుపత్రులలో రు.1,000/-పైన ఖర్చయ్యే ప్రతి ఒక్కరికీ ఆరోగ్యశ్రీ క్రింద నమోదు చేసి అందించాలని అందుకు అవసరమైన మార్గదర్శకాలను తక్షణం రూపొందించి అమలు చేయాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

ఆరోగ్యశ్రీ బిల్లులు ఆసుపత్రులకు సకాలంలో చెల్లించకపోవడం వలన అనేక ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడం వలన రోగులు ఇబ్బందులు పడుతున్నారు. కావున సకాలంలో బకాయిలు చెల్లించాలి.

ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం క్రింద తల్లిదండ్రుల ఖాతాలో ఫీజుల చెల్లింపులో ఆలస్యమవుతున్నందున విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని ఆటో డెబిట్ విధానంలోకి తీసుకువచ్చే ముందు ఏ విధమైన సమస్యలు లేకుండా రోగిని దృష్టిలో పెట్టుకుని తక్షణం వైద్యం అందే విధంగా వైద్య సేవల్లో ఆటంకం లేకుండా చూడవలసి ఉంటుంది. ప్రసవం కోసం తల్లికి ఇవ్వాల్సిన డబ్బులు సిజేరియన్ కాకుండా సహజ ప్రసవాలకు కూడా వారి బ్యాంకు అకౌంట్స్‌లో జమ అవ్వాల్సిన మొత్తం గత సంవత్సర కాలంగా సక్రమంగా అమలు కావడం లేదు. కాన్పు అయిన మహిళలకు ఇస్తున్న సహాయం కూడా డిశ్చార్జ్ అయ్యే సమయంలోనే అందించే విధంగా నిధులు విడుదల చేయాలని కోరుతున్నాము.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి